క్లుప్తంగా

నేడు కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

నారాయణపేట: కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో గురువారం ఉదయం 9:30 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేస్తారని పార్టీ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ మహ్మద్ సలీం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి డీసీసీ మాజీ అధ్యక్షుడు కె.శివకుమార్‌రెడ్డి హాజరవుతారని పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మండల సమావేశం వాయిదా

నారాయణపేట రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం దృష్ట్యా గురువారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలస్థాయి అధికారులు గ్రామాలకు వెళ్తున్న దృష్ట్యా సమావేశానికి అందుబాటులో ఉండటం లేదని, జనవరి 6 తర్వాత తిరిగి సమావేశ తేదీని ప్రకటిస్తామని చెప్పారు.

ఊట్కూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించతలపెట్టిన సమావేశం ప్రజాపరిపాలన కార్యక్రమం ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. బుధవారం ఎంపీడీవో రమేష్‌కుమార్ వాయిదా వేశారు. తిరిగి వచ్చేనెల 8న మండల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో అంజన్న రథోత్సవం



మక్తల్: మండలంలోని ఉప్పర్‌పల్లి రాజమూర్ ఆంజనేయస్వామి రథోత్సవం బుధవారం తెల్లవారు జామున భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, ఆకులపూజా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు పాలు ఉట్ల కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ పూజారి శ్యాంసుందర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని జిన్నారంలో బుధవారం తెల్లవారుజామున ఆంజనేయస్వామి రథోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారి ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి అఖండభజన కార్యక్రమాలను నిర్వహించి రథోత్సవం నిర్వహించారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి

మరికల్: ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఒక్కోక్క వ్యక్తి ఒక గ్యారంటీకి ఒకే దరఖాస్తు చేసుకోవాల, లేక అన్ని గ్యాంటీలకు కలిపి ఒకే దరఖాస్తు చేసుకోవాలనే అనే అంశంపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదన్నారు. ఆరు గ్యారంటీ పథకాల విషయంపై అధికారులు ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించిన తర్వాతనే వారినుంచి దరఖాస్తుల స్వీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

మక్తల్: శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఉత్సవాల సందర్భంగా బుధవారం పట్టణంలోని రిటైర్డ్ టీచర్ ఆడెం లక్ష్మణ్ జ్ఞాపకార్థంకోసం ఆయన కుమారుడు గోపీ ఆధ్వర్యంలో సందేపురాళ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మొదటి బహుమతి 108 కేజీలు ఎత్తిన గుడేబల్లూర్‌కు చెందిన సూరి 10తులాల వెండి, రెండో బహుమతి 105కేజీలు ఎత్తిన కున్సికి చెందిన నర్సింహకు ఆరు తులాల వెండి, మూడో బహుమతి 100కేజీలు మూడుమాల్‌కు చెందిన రాము మూడుతులాలు వెండి గెలుపొందారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీమాచారి, ఈఓ శ్యాంసుందర్‌చారి, శ్రీనివాస్, అరవింద్, ఎస్‌ఐ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



సంత.. ఎవరికీ పట్టదా!

- రోడ్డు పైనే విక్రయాలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న చిరువ్యాపారులు
- మార్కెట్ నిర్మించాలంటున్న స్థానికులు



రద్దీగా ఉన్న కూరగాయల మార్కెట్



మురుగుకాల్వ పక్కనే విక్రయాలు

దామరగిద్ద: మండల కేంద్రంలోని ప్రతి మంగళవారం నిర్వహించే తైబజార్‌కు ప్రత్యేక మార్కెట్ సదుపాయం లేక అవస్థలు పడుతున్నారు. గతంలో ఇరుకు రోడ్డు ఉండగా రోడ్డు విస్తరణతో ప్రధాన రహదారిలో రాకపోకలకు సౌకర్యం కల్గింది. గతంలో ప్రధాన రహదారిపై సంత నిర్వహించేవారు. కాగా వాహన రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తు ప్రధాన రహదారి మీద నుంచి ఎస్‌బీఐ బ్యాంక్ నుంచి నగరేశ్వర ఆలయం వరకు ఇరుకైనా మట్టి రోడ్డుపై ఇరువైపులా సంతబజార్ నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి మార్కెట్ సదుపాయం లేకపోవడంతో చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలుదారులు సైతం ఇరుకు స్థలంలో ఒకరికొకరు తాకుతు తిరిగే పరిస్థితి నెలకొంది. ప్రతి వ్యాపారి రూ. 30రుసుము చెల్లిస్తున్నారు. ఏటా గ్రామ పంచాయతీకి రూ. లక్షల రూపాయలు వేలం పాట ద్వారా ఆదాయం సమకూరుతున్న సరైన మార్కెట్ సదుపాయం, ప్రత్యేక స్థలాన్ని కేటాయించకపోవడంతో ఇటు వ్యాపారులు, కొనుగోలుదారులు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకొని మార్కెట్ నిర్మించాలని స్థానికులు, చిరువ్యాపారులు కోరుతున్నారు.

ఎలాంటి సదుపాయం లేదు..



ప్రతి మంగళవారం కూరగాయలు అమ్మేందుకు రోడ్డుపై కూర్చొని అమ్ముకుంటున్నాం. ఎలాంటి సదుపాయం లేక వానకాలం, ఎండకు ఇబ్బందులు పడుతు వ్యాపారం చేసుకుంటున్నాం. రోజుకు రూ. 30రూపాయలు మార్కెట్ ఫీజు కట్టించుకుంటారు. ఇరుకు రోడ్డుపై సంతబజార్ పెట్టడంతో అమ్మేందుకు ఇబ్బందులు పడుతున్నాం.

– అంజిలమ్మ, కూరగాయాల వ్యాపారి, దామరగిద్ద

మార్కెట్ ఏర్పాటుచేయాలి



మా చిప్పటి నుంచి సంత బజార్ అదే పరిస్థితిలో ఉంది ఎలాంటి మార్కెట్ సదుపాయం లేదు. ఇరుకు రోడ్డుపై ప్రతి మంగళవారం సంత నిర్వహిస్తుంటారు. మార్కెట్‌లో కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో రద్దీ పెరిగి తిరిగేందుకు ఇబ్బందిగా ఉంటుంది. అధికారులు ప్రత్యేక స్థలంలో మార్కెట్ సదుపాయం కల్పించి సౌకర్యం కల్పించాలి.

– చెన్నప్ప, కొనుగోలుదారు, బాపన్‌పల్లి

సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న షీటీం ఏఎస్‌ఐ శ్రీదేవి

మద్దూరు: సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, ఈవ్ టీజింగ్, గృహహింస, భరోసా సెంటర్ తదితరాలపై షీటీం ఇన్‌చార్జి ఏఎస్‌ఐ శ్రీదేవి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థినులకు అవగాహన కల్పించి మాట్లాడారు.. మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తమ రక్షణకోసం షీటీం నిరంతరం పరిచేస్తుందని, ఏదైనా సమస్య వస్తే 8712670398 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సేవారత్న అవార్డు గ్రహీతకు సన్మానం

నర్వ: మండలంలోని పాతర్చేడ్ గ్రామానికి చెందిన బోలుబండ నర్సింహంహులును బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జంధర్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సింహులు బహుజన సాహితి, అకాడమి వారు సేవారత్న నేషనల్ అవార్డు అందించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనను సన్మానించామన్నారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించి ఆయనను అభినందించారు. ఆయన చేసిన సేవలు యువతకు ఆదర్శమన్నారు.



సేవారత్న అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న జలంధర్‌రెడ్డి

మంత్రి రాజనరసింహకు సన్మానం

మక్తల్: ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహా బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన ప్రజలపాలన సమీక్ష సమావేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయనను ఎమ్మెలే వాకిటి శ్రీహరి శాలువాతో సన్మానం చేశారు. పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



సన్మానిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

వడ్వాట్‌లో ఉచిత వైద్యశిబిరం



మాగనూర్: మండల పరిధిలోని వడ్వాట్‌లో వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్రను పురస్కరించుకుని నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చిందని వైద్యాధికారి సుమన్ అన్నారు. బుధవారం గ్రామంలో దాదాపు108మందికిపైగా వైద్యపరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలు వివిధరకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి బీపీ, షుగర్, ఈసీజీ, గుండెసంబంధిత పరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ సంతోష, వేదావతి, ఆశాకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ప్రజాపాలన ప్రారంభం

నారాయణపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో హాజీఖాన్‌పేట్ మజీద్ వద్ద గురువారం ఉదయం 8గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ,వైస్ చైర్మన్ హరినారాయణ భట్టడ్ హాజరవుతారని తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు.

నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ



ఊట్కూర్‌లో అవగాహన కల్పిస్తున్న డీపీఓ

ఊట్కూరు: ప్రజాపాలను విజయవంతం చేద్దామని డీపీఓ, ప్రత్యేకాధికారి మురళీ కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీ నారాయణరెడ్డి అధ్యక్షతన అధికారులకు, ప్రజాప్రతినిధులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని నాలుగు అధికారుల బృందాలను ఏర్పాటు చేశామని, వారు ప్రతి గ్రామానికి వెళ్లి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి జనవరి 3వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో విడతల వారీగా ప్రజపాలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 28న ఊట్కూరు, ఎర్గట్‌పల్లి, సమస్తాపూర్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. వైస్ ఎంపీపీ ఎల్లగౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్‌కుమార్, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎంపీడీసీ రవిప్రకాశ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్వ: దరఖాస్తులను పకడ్బందీగా తీసుకో వాలని స్పెషల్ ఆఫీసర్ డీఎల్‌పీఓ సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో అధికారులకు, ప్రజాప్రతినిధులకు దరఖాస్తులు ప్రజల నుంచి ఎలా తీసుకోవాలి అని వివరించారు. ఎంపీపీ జయరాములుశెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి, తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీఓ సుదర్శన్ పాల్గొన్నారు.

మక్తల్: ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజాపాలనను ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ప్రత్యేక అధికారి జాన్‌సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.. ఈ నెల 28న మంతన్‌గోడ్, జక్లేర్, పస్పుల, యర్సాన్‌పల్లి గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓసద్గుణ, తహసీల్దార్ సువర్ణరాజు, ఏఓ మిథన్‌చక్రవర్తి, ఎస్సై పర్వతాలు పాల్గొన్నారు.

మద్దూరు: ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 28 నుంచి వచ్చేనెల 6వరకు మండలంలో కొనసాగనున్నట్లు ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఒకే ఫారంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 28న మద్దూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అలాగే 29న నిడ్జింత, పల్లెగడ్డతాండా, దోరేపల్లి, హన్మనాయక్‌తాండార, 30న నందిపాడ్, భూనీడ్, పెదిరిపాడ్, కొమ్మురు, మోమినాపూర్, జనవరి 2న కొత్తపల్లి, దమ్‌గాన్‌పూర్, చెన్నారెడ్డిపల్లి, అప్పిరెడ్డిపల్లి, 3న జాధరావ్‌పల్లి, గోకుల్‌నగర్, ఖాజీపూర్, 4న నాగిరెడ్డిపల్లి, నందిగామ, మన్నాపూర్, తిమ్మారెడ్డిపల్లి, వీరారం, 5న ఎక్కమేడ్, నాగంపల్లి, పర్సపూర్, కొత్తపల్లితాండా, పోర్లకుంటతాండా, గొర్లోనిబాయి, లక్కయిపల్లి, పెద్దపూర్, అల్లీపూర్, 6న భీంపూర్, ఎర్రగుంటతాండా, కిషన్‌నగర్, పెద్దతాండా, మోతులకుంటతాండా దరఖాస్తులు స్వీకరించనున్నారు.

ధన్వాడ: ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 28 నుంచి జనవరి 3వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో విడతల వారీగా ప్రజపాలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ధన్వాడలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

మాగనూర్: ప్రజపాలనను ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ప్రత్యేక అధికారి కృష్ణచారి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 28 నుంచి జనవరి 3వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో విడతల వారీగా ప్రజపాలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం మాగనూర్‌లో పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని కోరారు. ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ సతీష్‌కుమార్, డీటీ అమీర్,వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఎంపీవో జైపాల్‌రెడ్డి, ఆర్‌ఐ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన పకడ్బందీగా నిర్వహించాలి

కోస్గి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జెడ్పీసీఈఓ జ్యోతి సూచించారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌తోకలిసి అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. దరఖాస్తుల స్వీకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అధికారుల వివరాలపై సమీక్ష నిర్వహించారు. స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలన్నారు. గురువారం గుండుమాల్ మండల కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ కాళప్పతోపాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈఓ జ్యోతి

సాదాసీదాగా మండల సమావేశం



హాజరైన సభ్యులు, అధికారులు

దామరగిద్ద: మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ప్రశ్నలు, అధికారుల సమాధానాలతో సాదాసీదాగా సాగింది. ఎంపీపీ నర్సప్ప అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్, ఎంపీడీఓ అధికారులు లేకుండానే కొనసాగింది. ఆయా అధికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రభుత్వ సమావేశానికి వెళ్లినట్లు తెలిపారు. కాగా సమావేశంలో సభ్యులు పలు సమస్యలను లేవనెత్తారు. రైతుబంధు డబ్బులు రాలేదని సభ్యులు ప్రశ్నించగా ప్రభుత్వానికి యాసంగి రైతుబంధు రైతుల జాబితాను పంపించామని నిధుల కొరతతో ఆలస్యమవుతున్నట్లు చెప్పుకొచ్చారు. మొగుల్‌మడ్కలో నూతనంగా ఏర్పాటుచేసిన పల్లె దవాఖానాలో నియమించిన వైద్యాధికారిణి డిప్యూటేషన్‌పై పంపించడంపై ఆ గ్రామ సర్పంచ్ వైద్యాధికారి స్ఫూర్తిని ప్రశ్నించారు. తాను కొత్తగా వచ్చానని సమాధానం దాటవేశారు. సజనాపూర్ మినీహెల్త్ సెంటర్ వైద్యుడు రావడం లేదని ఆ గ్రామ సర్పంచ్ కన్కప్ప ప్రశ్నించగా డిప్యూటేషన్‌పై జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారని సమాధానం ఇచ్చారు. వారం రోజుల్లో ఆయా వైద్యులు విధుల్లో చేరాలని లేని పక్షంలో ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా చేస్తామని ఎంపీపీ ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం చేపట్టనున్న దరఖాస్తుల స్వీకరణపై సందేహాలను సభ్యులు అడగ్గా ఎంపీఈఓ ఉదయ్‌శంకర్ వివరించారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణతో తెగిపోయిన మిషన్‌భగీరథ పైప్‌లైన్‌లు మరమ్మతులు చేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని అడగ్గా, త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు, సబ్సిడీపై తోటల సాగును వివరించారు. ఐసీడీఎస్, విద్యుత్, పీఆర్, విద్యా, ఉద్యానవన శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లావణ్య, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, విండో అధ్యక్షుడు ఈదప్ప, ఎంపీఈఓ ఉదయ్‌శంకర్, ఆర్‌ఐ రాములు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ప్యానల్ బృందం

కోస్గి: గుండుమాల్ మండల పరిధిలోని బోగారం జెడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం ప్యానల్ బృందం సందర్శించింది. పాఠశాలకు సంబంధించిన రికార్డులు, విద్యార్థుల ప్రగతి నివేదికతోపాటు ఇతర అంశాలను పరిశీలించారు. సబ్జెక్టుల వారిగా సమీక్ష నిర్వహించి సామార్థ్యల పెంపుకోసం అమలుచేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను తనిఖీ చేశారు. కార్యక్రమం ప్యానల్ బృందం ప్రతినిధి ఆంజనేయులు ఆధ్వర్యంలో బృందం ఈ తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణతోపాటు ఉపాధ్యాయ బృందం త తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ప్యానల్ బృందం

మంచానికి నిప్పంటించిన దుండగులు



కాలి బూడిదైన మంచం

దామరగిద్ద: పొలంలో ఎత్తైన మంచంపై నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మంచెకు నిప్పంటించిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలిలా.. మండలంలోని మద్దెల్‌బీడ్ గ్రామానికి చెందిన కంపిలి లింగప్ప తన భామ్మర్ది భాస్కర్‌తో కలిసి ఎప్పటిలాగే మంగళవారం రాత్రి పది గంటలకు తన వేరుశనగ పొలం వద్ద అడవిపందుల బారినుండి కాపలా కోసం వెళ్లారు. పొద్దంత హమాలి పనిచేసి అలిసిపోవడంతో ఇద్దరు ఒకే మంచంపై నిద్రపోయారు. కాగా ఘాడా నిదలో ఉన్నసమయంలో గుర్తుతెలియని దుండగులు మంచెకింద కందిపంట వ్యర్థాలను వేసి నిప్పంటిచడంతో ఒక్కసారిగా మంటలకు లేచి బయటకు దూకి ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. దీంతో భాస్కర్‌కు తీవ్రగాలయ్యాయి. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనుమానితులపై ఆరా తీశారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాస్‌రావు తెలిపారు.

అక్రమ వసూళ్లపై గ్యాస్ వినియోగదారుల ఆందోళన



రాస్తారోకో చేస్తున్న మహిళలు

మాగనూర్: మండల కేంద్రంలో ఇండియన్ గ్యాస్ సిలిండర్ కార్యాలయం వద్ద బుధవారం వివిధ గ్రామాలకు చెందిన మహిళలు ఆందోళనకు దిగారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ సౌకర్యం కల్పించడంతో బుధవారం సైతం మహిళలు ఒక్కసారిగా ఈకేవైసీ కోసం ఏజెన్సీ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రతి రోజు వచ్చి ఈకేవైసీ కాకుండానే నిరాశగా వెనుదిరుగుతున్నామని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు ఈకేవైసీ కోసం రూ.200 వరకు అక్రమ వసూలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామానికి దూరంగా ఉండటంతో కనీసం తాగడానికి నీళ్లు కూడా లేవని ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఎన్‌హెచ్–167 నంబర్ రహదారిపై రాస్తారోకోకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వచ్చి వారికి నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

నేడు వాహనాల వేలం

ఆత్మకూర్: ప్రొబీషన్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో పలు దాడుల్లో పట్టుబడ్డ వాహనాలకు గురువారం వేలం నిర్వహిస్తున్నామని సీఐ బాలరాజు తెలిపారు. రెండు కార్లు, మూడు ద్విచక్రవాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 28వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక కార్యాలయం వద్ద వేలం నిర్వహిస్తున్నామన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.5వేలు డిపాజిట్ ముందస్తుగా చెల్లించాలని కోరారు.

ఖోఖో పోటీలకు ఎంపిక

మక్తల్: జాతీస్థాయి ఖోఖో పోటీలకు మక్తల్‌కు చెందిన విద్యార్థినులు అనిత, ఇందు ఎంపికైనట్లు హెచ్‌ఎం రఘువీర్‌నామోజీ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 28నుంచి 30వరకు త మిళనాడు తిరువార్‌లో జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. వారిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డీవైఎస్‌ఓ వెంకటేస్‌శెట్టి, రాష్ట్ర ఖోఖో ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, గుర్లపల్లి సర్పంచ్ కళావతి అభినందించారు.